తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

మంగళవారం, అక్టోబర్ 28, 2025 | సంపుటి-1 సంచిక-315 పేజీలు-10




తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
మంగళవారం, అక్టోబర్ 28, 2025 | సంపుటి-1 సంచిక-315 పేజీలు- 10
The Largest Readers Local Digital Daily

## లక్కీ డ్రా ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు

- కలెక్టర్ నేతృత్వంలో కొనసాగిన ప్రక్రియ
- పకడ్బందీ ఏర్పాట్లు చేసిన అధికారులు
- ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా లక్కీ డ్రా
- భారీ పోలీసు బందోబస్తు
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

6



వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ

## సమర్థవంతంగా నిర్వహించాలి

10





# మంత్రి మాటను ఖాతరు చేయని మోనార్క్!

## మంత్రి అనునాయులకు నో ఎంట్రీ

- సొంతింటి కోసం పైసా వసూల్ ?
- కల్లు వ్యాపారులకు బెదిరింపులు
- ఎవరు వచ్చినా వ్యంగ్యంగా ప్రవర్తన
- పాత అధికారులకు ఇచ్చిన దానికి రెట్టింపు వసూళ్లు
- తీవ్రస్థాయిలో మందలించిన మంత్రి
- అయినా..మారని తీరు

వివరాలు 3 లో

తాను పట్టిన కుందేలుకు మూడు కాళ్లు అన్న చందంగా ఎక్సైజ్ శాఖలో ఓ అధికారి వ్యవహారం కొనసాగుతుంది..తాను అనుకున్నదే జరగాలని...తనను కలిసేందుకు వచ్చే వారికి కనీస మర్యాద పాటించకుండా తానొక మోనార్క్ అనే విధంగా వ్యవహరించడం అతనికి అలవాటు..ఈ విషయంలో సాక్షాత్తు జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ్మ సైతం అతని వ్యవహారంపై హెచ్చరించినా తీరుమారలేదు సరికదా మంత్రి ఆదేశాన్ని సైతం బేఖాతరు చేస్తూ తన పంథాను యథావిధిగా కొనసాగిస్తున్నారు...ఓ వైపు అవినీతి, అక్రమాలను ప్రోత్సహిస్తూనే మరోవైపు తాను కట్టబోయే సొంతింటి కోసం పైసా వసూళ్ళకు దిగినట్లు విశ్వసనీయ సమాచారం. ఇంటి నిర్మాణం కోసం మద్యం వ్యాపారులను, సిండికేట్ నిర్వాహకులను బెదిరింపులకు గురి చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సోమవారం నాడు మద్యం టెండర్లు ఉన్నందున ఎక్సైజ్ ఉన్నతాధికారులు బిజీగా ఉండడంతో సదరు మోనార్క్ అధికారిపై ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదని తెలిసింది. ఇప్పటికే అతనిపై పలు రకాల ఫిర్యాదులు అందాయని, రాష్ట్ర కమిషనర్, ఎక్సైజ్ శాఖ మంత్రి పేషీకి సైతం ఫిర్యాదులు అందినట్లు సమాచారం..

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

రేపటి సంచికలో మోనార్క్ అధికారిపై మరో కథనం



## మాజీమంత్రి హరీష్ రావుకు పితృ వియోగం

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావుకు పితృ వియోగం కలిగింది. హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మంగళవారం తెల్లవారుజామున మరణించారు. ఆయన పార్థివ దేహం సందర్శనార్థం హైదరాబాద్ లోని హరీష్ రావు స్వగృహం క్రిన్స్ విల్లాస్ లో ఉంచారు. సత్యనారాయణ అంత్యక్రియలు మంగళవారం మధ్యాహ్నం ఫిల్మ్ నగర్ మహాప్రస్థానంలో నిర్వహించనున్నారు. పార్థీవ దేహాన్ని సందర్శనార్థం కోకాపేట్‌లోని హరీష్ రావు నివాసంలో ఉంచారు. (ప్రత్యేక ప్రతినిధి-సిరి న్యూస్):

## బోటనీ కాంట్రాక్టు లెక్చరర్ మాకొద్దు!

### క్లాసుకు రారు...పాఠాలు చెప్పరు

- అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని విద్యార్థినీల ఆరోపణ
- పాఠాలకు బదులు టైంపాస్ పనులు
- పలుమార్లు మందలించినా మారని తీరు
- ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కాంట్రాక్టు బోటనీ లెక్చరర్ వైనం

వివరాలు 4 లో

విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పించి ఉన్నత స్థాయిలో ఎదిగేలా కృషి చేయాల్సిన ఓ లెక్చరర్ విద్యార్థినీలతో అసభ్యంగా ప్రవర్తిస్తూ కళాశాల ప్రతిష్టను దెబ్బతీస్తున్న వైనం వెలుగులోకి వచ్చింది. మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బాటనీ సబ్జెక్టు బోధించే కాంట్రాక్టు లెక్చరర్ రాజు తీరుపై పలుమార్లు విద్యార్థులు, తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. అంతేగాకుండా లెక్చరర్ రాజు బోధిస్తున్న పాఠాలు విద్యార్థులకు అర్థం కావడం లేదని, అప్పుడప్పుడు క్లాసుకు వెళ్ళి విద్యార్థులను చదువుకోమని తాను మాత్రం ఫోన్‌లో టైంపాస్ చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటి వరకు ఒక ప్రాక్టికల్ కూడా చేయించలేదని విద్యార్థులు పేర్కొంటున్నారు. తమకు బాటనీ బోధించేందుకు మరో లెక్చరర్‌ను ఏర్పాటు చేయాలని కళాశాల ప్రిన్సిపాల్‌కు విజ్ఞప్తి చేశారు.

- మెదక్, అక్టోబర్ 27(సిరిన్యూస్):







# మంత్రి మాటను ఖాతరు చేయని మోనార్క్!

## మంత్రి అనునాయులకు నో ఎంట్రీ

**తాను పట్టిన కుందేలుకు మూడు కాళ్లు అన్న చందంగా ఎక్సైజ్ శాఖలో ఓ అధికారి వ్యవహారం కొనసాగుతుంది..తాను అనుకున్నదే జరగాలని...తనను కలిసేందుకు వచ్చే వారికి కనీస మర్యాద పాటించకుండా తానొక మోనార్క్ అనే విధంగా వ్యవహరించడం అతనికి అలవాటు..ఈ విషయంలో సాక్షాత్తు జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ్మా సైతం అతని వ్యవహారంపై హెచ్చరించినా తీరుమారలేదు సరికదా మంత్రి ఆదేశాన్ని సైతం బేఖాతరు చేస్తూ తన పంథాను యధావిధిగా కొనసాగిస్తున్నారు...ఓ వైపు అవినీతి, అక్రమాలను ప్రోత్సహిస్తూనే మరోవైపు తాను కట్టబోయే సొంతింటి కోసం పైసా వసూళ్ళకు దిగినట్లు విశ్వసనీయ సమాచారం. ఇంటి నిర్మాణం కోసం మద్యం వ్యాపారులను, సిండికేట్ నిర్వాహకులను బెదిరింపులకు గురి చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సోమవారం నాడు మద్యం టెండర్లు ఉన్నందున ఎక్సైజ్ ఉన్నతాధికారులు బిజీగా ఉండడంతో సదరు మోనార్క్ అధికారిపై ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదని తెలిసింది. ఇప్పటికే అతనిపై పలు రకాల ఫిర్యాదులు అందాయని, రాష్ట్ర కమిషనర్, ఎక్సైజ్ శాఖ మంత్రి పేషీకి సైతం ఫిర్యాదులు అందినట్లు సమాచారం..**

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

- సొంతింటి కోసం పైసా వసూల్ ?
- కల్లు వ్యాపారులకు బెదిరింపులు
- ఎవరు వచ్చినా వ్యంగ్యంగా ప్రవర్తన
- పాత అధికారులకు ఇచ్చిన దానికి రెట్టింపు వసూళ్లు
- తీవ్రస్థాయిలో మందలించిన మంత్రి
- అయినా..మారని తీరు



**రేపటి సంచికలో మోనార్క్ అధికారిపై మరో కథనం**

సాక్షాత్తు జిల్లా మంత్రి ఆదేశాలను సైతం పక్కనబెట్టి తన స్టైల్ ఇంతే అంటూ ఎక్సైజ్ శాఖలో మోనార్క్ అధికారి తీరు కొనసాగుతోంది. తనను కలవడానికి వచ్చిన కల్లు వ్యాపారులు, సొసైటీ సభ్యులు కలవడానికి వస్తే నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో వారంతా వెనుదిరిగి వెళ్ళినట్లు తెలిసింది. మరోమారు వెళ్లినా కూడా ఇదే ధోరణిగా ప్రవర్తించడంతో విసుగు చెందిన వ్యాపారులు మంత్రి దామోదర రాజనర్సింహ్మా వద్దకు వెళ్ళి గోడు వెళ్ళబోసుకోవడంతో మంత్రి తీవ్రస్థాయిలో హెచ్చరించినట్లు తెలిసింది. దీంతో ఖంగుతిన్న అధికారి తన తీరు మార్చుకుంటారని భావించినా..మంత్రి ఆదేశించినా ఆయన వ్యవహార శైలిలో ఎలాంటి మార్పు రావడం లేదని పలువురు కల్లు, మద్యం వ్యాపారులు వాపోతున్నారు. దీనికి తోడు తనను కలవడానికి వచ్చే వారిని సెంట్రల్ జైలులో వ్యవహరించిన విధంగా వారి సెల్‌ఫోన్లను కార్యాలయంలో అప్పగించి కలవాలనే నిబంధన కొనసాగిస్తూ వేధింపులకు గురి చేస్తున్నట్లు చెబుతున్నారు. ఇతని వ్యవహార శైలిపై ఇటీవల ఓ సొసైటీ సభ్యులు రాతపూర్వకంగా నేరుగా జిల్లా డిప్యూటీ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. అయితే ఉన్నతాధికారులు సైతం అతనిపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం గమనార్హం. అధికారులను ప్రసన్నం చేసుకోవడంలో, వ్యాపారుల నుండి పైసా వసూలు చేయడంలో సదరు మోనార్క్ అధికారికి అందవేసిన చేయిగా ఆరోపిస్తున్నారు.

### ఇంటి నిర్మాణం కోసం వసూళ్ళు ?

ఎక్సైజ్ శాఖలో పనిచేస్తున్న మోనార్క్ అధికారి మరో కోణం వెలుగులోకి వచ్చింది. మెదక్ పట్టణంలో తాను కట్టబోయే కొత్త ఇంటికి కావాల్సిన మెటీరియల్ కోసం కల్లు, మద్యం వ్యాపారుల నుండి పైసా వసూల్ చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇంటి నిర్మాణానికి కావాల్సిన ఆదాయం సమకూర్చ◌ుకునే పనిలో బిజీగా ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మోనార్క్ అధికారి చర్యల వల్ల విసుగుచెందిన పలువురు వ్యాపారులు రాష్ట్ర స్థాయిలో ఫిర్యాదు చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు తెలిసింది. అంతేగాకుండా అవినీతి నిరోధక శాఖకు సైతం ఫిర్యాదు చేయనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే మోనార్క్ అధికారి చేష్టల వల్ల అభాసుపాలైన ఆ శాఖ ఉన్నతాధికారులు అతనిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అంతుచిక్కని ప్రశ్న. అంతేగాకుండా నెలవారీ మామూళ్ళ విషయంలో సైతం తగ్గేదేలే అన్నట్లు వ్యవహరిస్తున్నట్లు తెలిసింది. తాను అడిగినంత ఇవ్వాలనే హుకుం జారీ చేస్తున్నట్లు పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏదిఏమైనా మోనార్క్ అధికారిపై కఠిన చర్యలు తీసుకోవడంలో ఆ శాఖ ఉన్నతాధికారులు ఎందుకు తాత్సారం చేస్తున్నారో వారే సమాధానం చెప్పాల్సి ఉంది.



# బోటనీ కాంట్రాక్టు లెక్చరర్ మాకొద్దు!

## క్లాసుకు రారు...పాఠాలు చెప్పరు

- అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని విద్యార్థినీల ఆరోపణ
- పాఠాలకు బదులు టైంపాస్ పనులు
- పలుమార్లు మందలించినా మారని తీరు
- ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కాంట్రాక్టు బోటనీ లెక్చరర్ వైనం


విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి ఉన్నత స్థాయిలో ఎదిగేలా కృషి చేయాల్సిన ఓ లెక్చరర్ విద్యార్థినీలతో అసభ్యంగా ప్రవర్తిస్తూ కళాశాల ప్రతిష్టను దెబ్బతీస్తున్న వైనం వెలుగులోకి వచ్చింది. మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బాటనీ సబ్జెక్టు బోధించే కాంట్రాక్టు లెక్చరర్ రాజు తీరుపై పలుమార్లు విద్యార్థులు, తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. అంతేగాకుండా లెక్చరర్ రాజు బోధిస్తున్న పాఠాలు విద్యార్థులకు అర్థం కావడం లేదని, అప్పుడప్పుడు క్లాసుకు వెళ్ళి విద్యార్థులను చదువుకోమని తాను మాత్రం ఫోన్‌లో టైంపాస్ చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటి వరకు ఒక ప్రాక్టికల్ కూడా చేయించలేదని విద్యార్థులు పేర్కొంటున్నారు. తమకు బాటనీ బోధించేందుకు మరో లెక్చరర్‌ను ఏర్పాటు చేయాలని కళాశాల ప్రిన్సిపాల్‌కు విజ్ఞప్తి చేశారు.

### విద్యార్థినీలపై అసభ్య ప్రవర్తన..

కళాశాలలో విద్యార్థులకు బోధన చేయాల్సిన కాంట్రాక్టు లెక్చరర్ రాజు విద్యార్థినీలపై అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడనే ఆరోపణతో పలువురు కళాశాల ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేశారు. గతంలో కూడా లెక్చరర్ రాజుపై పలు రకాల ఆరోపణలపై విద్యార్థి సంఘాల నాయకులు ఆధారాలతో సహా ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు చేసినట్లు విద్యార్థులు చెబుతున్నారు. ఈ విషయమై ఉన్నతాధికారుల దృష్టికి, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు విద్యార్థి సంఘ నాయకులు చెబుతున్నారు. లెక్చరర్ రాజు వ్యవహారంపై గతంలో ప్రిన్సిపాల్‌కు, డిపార్టుమెంట్ హెడ్‌కు ఫిర్యాదు చేయడంతో మందలించారు. అయినా అతనిలో ఏమాత్రం మార్పు రాలేదని విద్యార్థులు ఆరోపిస్తున్నారు.

### ప్రిన్సిపల్ వివరణ...

గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ ను సిరిన్యూస్ వివరణ కోరగా బొటనీ లెక్చరర్ రాజు పట్ల విద్యార్థులు చేసిన ఆరోపణన తన దృష్టికి వచ్చిందని, గతంలో కూడా ఒకసారి మీటింగ్ పెట్టి చెప్పడం జరిగిందని తెలిపారు. కానీ ఆయన తీరులో ఎలాంటి మార్పు రాలేదన్నారు .అధికారులతో చర్చించి సంబంధిత లెక్చరర్ పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయన స్థానంలో వేరే లెక్చరర్ తో పాఠాలు బోధించి విద్యార్థులకు సిలబస్ కంప్లీట్ చేస్తామని హామీ ఇచ్చారు.



# పారదర్శకంగా మద్యం దుకాణాలకు లక్కీ డ్రా

- జిల్లాలో 101 షాపుల కేటాయింపుకు 4,432 దరఖాస్తులు
- కలెక్టర్ ప్రావీణ్య




**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 27 (సిరి న్యూస్):** నూతన ఎక్సైజ్ పాలసీ నిబంధనలను అనుసరిస్తూ సంగారెడ్డి జిల్లాలోని మద్యం దుకాణాల కేటాయింపును పూర్తిగా పారదర్శకంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. జిల్లాలో 2025-2027 సంవత్సరం వరకు కొనసాగనున్న మద్యం దుకాణాల లైసెన్సుల కేటాయింపు ప్రక్రియ సోమవారం సంగారెడ్డి పట్టణంలోని జె.ఎస్.ఆర్.గార్డెన్‌లో లాటరీ పద్ధతిలో లక్కీ డ్రా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 101 మద్యం షాపుల కేటాయింపుకు గాను మొత్తం 4,432 దరఖాస్తులు అందాయి. 100 మద్యం షాపులకు సంబంధించి ఒక్కో షాపు వారీగా దరఖాస్తుదారులను ఆహ్వానించి, వారి సమక్షంలో లక్కీ డ్రా నిర్వహించారు. 100 షాపుల కేటాయింపు పూర్తయింది. ఈ కార్యక్రమం మొత్తం ఫోటో, వీడియో చిత్రీకరణతో సజావుగా జరిగినట్లు కలెక్టర్ తెలిపారు. షాపు నంబర్-24 కు సంబంధించి తక్కువ దరఖాస్తులు అందిన నేపథ్యంలో, ఎక్సైజ్ శాఖ ఆదేశాల మేరకు రీనోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ క్రమంలో పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు హాజరుకావడంతో టోకెన్ కలిగిన వారిని మాత్రమే లోపలికి అనుమతించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎక్సైజ్‌అధికారుల పర్యవేక్షణలో మద్యం దుకాణాల కేటాయింపు లక్కీ డ్రా ప్రశాంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జె. హరికిషన్, సూపరింటెండెంట్ నవీన్ చంద్ర, ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల సంస్కృతికి ప్రతీక పటాన్ చెరు






- అన్ని వర్గాలను గౌరవించే గొప్ప సాంప్రదాయం తెలంగాణ ప్రజలది
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- అంగరంగ వైభవంగా ఛట్ పూజ ప్రారంభం
- మెదక్ ఎంపీ రఘునందన్ రావు తో కలిసి సాకి చెరువు కట్టపై ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్ చెరు అక్టోబర్ 27, (సిరి న్యూస్):** అన్ని వర్గాల ప్రజలను గౌరవించే గొప్ప సాంప్రదాయం తెలంగాణ ప్రజలదని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఉత్తర భారతీయులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకునే ఛట్ పూజా సందర్భంగా పటాన్ చెరు పట్టణం లోని సాకి చెరువు కట్టపై ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో మెదక్ ఎంపీ రఘునందన్ రావు తో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూర్య భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ విభిన్న సంస్కృతి సాంప్రదాయాలకు నిలయం పటాన్ చెరు నియోజకవర్గము అన్నారు. ప్రభుత్వ సహకారంతో నియోజకవర్గం లోని అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులందరికీ అందజేస్తున్నామని తెలిపారు. తెలంగాణ ప్రజలతో సమానంగా అన్ని రాష్ట్రాల ప్రజలను కడుపులో పెట్టుకొని చూసుకుంటున్నామని తెలిపారు. భగవంతుడి కృపతో వచ్చే సంవత్సరం చట్ పూజ లోపు సాకి చెరువు కట్ట పైన సూర్య భగవాన్ దేవాలయం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. సూర్య భగవానుడి పూజల కోసం ప్రత్యేక ఘాట్ సైతం నిర్మిస్తామని తెలిపారు. అనంతరం ఉత్తర భారతీయుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు.(ఈ కార్యక్రమంలో ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం సాయిద్రజ మాజీ ఎమ్మెల్యే మనోజ్ కుమార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, డీఎస్పీ ప్రభాకర్, స్థానిక నాయకులు, ఉత్తర భారతీయుల సంక్షేమ సంఘం ప్రతినిధులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

- ప్రజావాణిలో 59 దరఖాస్తులు
- అదనపు కలెక్టర్ మాధురి




**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 27 (సిరి న్యూస్):** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని అధికారులకు అదనపు కలెక్టర్ మాధురి అన్నారు. సోమవారం సంగారెడ్డి కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణికి 59 దరఖాస్తులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ పాటు మాధురితో పాటు నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా అధికారులు ప్రజావాణి దరఖాస్తులు స్వీకరించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దాడిచేసిన పోలీస్ ను ఉద్యోగం నుండి శాశ్వతంగా తొలగించాలి

- మహిళా హెచ్ఎంపై కానిస్టేబుల్ దాడి పై..
- ప్రాథమిక ఉపాధ్యాయులు నల్ల బ్యాచులు ధరించి నిరసన..



**హత్నూర, అక్టోబర్ 21,(సిరి న్యూస్):** వనపర్తి జిల్లా రేవల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఓ మహిళ ప్రధానోపాధ్యాయినిపై కానిస్టేబుల్ దాడి చేశాడని ఎస్ జి టి యూ సంగారెడ్డి జిల్లా శాఖ పక్షాన తీవ్రంగా వ్యతిరేకిస్తూ సోమవారం హత్నూర మండలో ఉన్న అన్ని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జి ధరించి నిరసన తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించిన ఒక అభ్యర్థి విషయంలో ఆయన చదివిన పాఠశాలలో వివ రాలు సేకరించడానికి ప్రత్యేక పోలీసు అధికారి శనివారం పాఠశాలకు వెళ్లారు. పోలీసు అడిగిన వివరాల మేరకు రికార్డులు పరిశీలించగా సదరు అభ్యర్థి రెండో తరగతి వరకే అక్కడ చదివాడని ప్రధానోపాధ్యాయిని తెలిపారు. ఆయన 5వ తరగతి వరకు ఇక్కడే చదివాడని, బోనాఫైడ్ ఇవ్వాలని ఆయన డిమాండు చేశాడు. అందుకు ఆమె నిరాకరించడంతో ఇద్దరి మధ్యన గొడవ ప్రారంభమైంది. కానిస్టేబుల్ స్టేషన్ కు వెళ్లి మహిళ, పురుష కానిస్టేబుళ్లను పాఠశాలకు తీసుకొచ్చారు. మళ్లీ వారి మధ్య గొడవ జరి గింది. ఈ తరుణంలో కానిస్టేబుల్ మహిళా హెచ్ఎంపై చేయి చేసుకున్నాడు.సామాన్య ప్రజల నుండి రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలను రాజకీయ నాయకుల ప్రజలను రక్షించవలసిన పోలీసులే విద్యనేర్పిన గురువుల పైన దాడి చేయడానికి, హేయమైన చర్యఅని,శాంతి భద్రతలు కాపాడే పోలీసులే దొంగ సర్టిఫికెట్ ఇవ్వనందుకు ఒక మహిళా హెడ్మాస్టర్ పైన అన్యాయంగా, దాడి చేయడాన్ని ఎస్ జి టి యూ తెలంగాణ సంగారెడ్డి శాఖ తీవ్రంగా ఖండిస్తున్నాము అని అన్నారు.ఇటువంటి సంఘటలు పునరావృతం కాకుండా తెలంగాణ పోలీస్ ఉన్నత అధికారులు, ప్రభుత్వం దాడిచేసిన పోలీస్ ను ఉద్యోగం నుండి శాశ్వతంగా తొలగించాలని ఎస్ జి టి యూ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆకుల ప్రభాకర్ డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో మండలంలో ఉన్న ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రం అందోల్ లో లేదా.?

- వర్షం పడితే మా పరిస్థితి ఏంది
- వరి కోసి 20 రోజులైనా ఇప్పటివరకు కొనుగోలు లేదు



**ఆందోల్ అక్టోబర్ 27 (సిరిన్యూస్)** ఆందోల్ నియోజకవర్గం అందోల్ మండల్ ఆందోల్ గ్రామంలో రైతులు వరి కోసి 20 రోజులైనా ఇప్పటివరకు వరి కొనుగోలు చేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు పడితే మా పరిస్థితి ఏంది దీనికి బాధ్యత ఎవరు వహిస్తారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు వర్షాలు పడి పత్తి వరి పంటలు కొంత చేతికందక ఇబ్బందుల పాలై ఈ ధాన్యమన్న కొనుగోలు చేస్తే మా అప్పులు తీర్చుకుంటామని రైతులు అన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.




# లక్కీ డ్రా ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు

- కలెక్టర్ నేతృత్వంలో కొన సాగిన ప్రక్రియ
- పకడ్బందీ ఏర్పాట్లు చేసిన అధికారులు
- ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా లక్కీ డ్రా
- భారీ పోలీసు బందోబస్తు
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ ప్రతినిధి: (సిరి న్యూస్) :** మద్యం దుకాణాల లైసెన్సుల జారీ కోసం సోమవారం మెదక్ బోధన్ రోడ్ లోని వెంకటేశ్వర గార్డెన్ లో లాటరీ పద్ధతిలో వైన్ షాపుల కేటాయింపునకు లక్కీ డ్రా నిర్వహించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నేతృత్వంలో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఎలాంటి అవాంతరాలకు తావు లేకుండా సాఫీగా ఈ ప్రక్రియ కొన సాగింది. నూతన ఎక్సైజ్ పాలసీ నియమ, నిబంధనలను అనుసరిస్తూ ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పక్కాగా ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని 49 మద్యం షాపులకు గాను మొత్తం 1420 దరఖాస్తులు దాఖలయ్యాయి. ఒక్కో షాపు వారీగా దాఖలైన దరఖాస్తులకు సంబంధించిన వారిని ఆహ్వానిస్తూ, వారి సమక్షంలో కలెక్టర్ రాహుల్ రాజ్ లక్కీ డ్రా తీస్తూ మద్యం దుకాణాల కేటాయింపును ఖరారు చేశారు. లక్కీ డ్రా కోసం వినియోగించిన టోకెన్ లను అందరికీ చూపిస్తూ, పారదర్శకంగా డ్రా నిర్వహించారు. ఎలాంటి అనుమానాలకు ఆస్కారం లేకుండా లక్కీ డ్రా ప్రక్రియ ప్రారంభం నుండి చివరి వరకు ఫొటో, వీడియో చిత్రీకరణ జరిపించారు. పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు హాజరు కావడంతో టోకెన్ కలిగి ఉన్న వారినే లోనికి అనుమతించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా వెంకటేశ్వర గార్డెన్ తో పాటు పరిసర ప్రాంతాల్లోనూ కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అదనపు ఎస్పీ మహేందర్, డి.ఎస్.పి ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తును పర్యవేక్షించి, అధికారులకు పలు సూచనలు చేశారు. లక్కీ డ్రాలో అదృష్టం వరించి వైన్ షాపులు కేటాయించబడిన వారు నిబంధనలను అనుసరిస్తూ, లైసెన్స్ ఫీజు రూపేణా నిర్ణీత రుసుము చెల్లించేందుకు వీలుగా వేదిక వద్దనే అవసరమైన ఏర్పాట్లు కల్పించారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి ఇతర అధికారుల పర్యవేక్షణలో మద్యం దుకాణాల కేటాయింపు లక్కీ డ్రా ప్రశాంతంగా కొన సాగింది. ఈ సందర్భంగా లాటరీ ప్రక్రియ కొనసాగించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మీడియాతో మాట్లాడుతూ మెదక్ జిల్లాలో మొత్తం 49 మద్యం షాపులు ఉన్నాయని మెదక్ వెంకటేశ్వర గార్డెన్ lo అత్యంత పారదర్శకంగా ఫోటోగ్రఫీ వీడియోగ్రఫీ ద్వారా లక్కీ డ్రా తీయడం జరిగిందన్నారు. ఇందులో రిజర్వేషన్ ప్రాతిపదికలో భాగంగా గాను ఎస్టి-01, ఎస్సీ-06 , గౌడ కులానికి సంబంధించి-09 మొత్తం 16 షాపులుకేటాయించామన్నారు, మిగతా 33 షాపులు అన్ రిజర్వ్ కింద కేటాయించడం జరిగిందన్నారు.ఇందులో 18 షాపులకు మహిళలు లాటరీ గెలుచుకోగా, 31 షాపులకు పురుషులు దక్కించుకోవడం జరిగిందన్నారు. మద్యం టెండర్లు దక్కించుకున్న వారు డిసెంబర్ ఒకటో తేదీ నుంచి మద్యం షాపులు కేటాయించడం జరుగుతుందన్నారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి, ఎక్సైజ్ సీఐలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జీపీ కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కదారి నాగరాజు
- నర్సాపూర్ ఎంపీడీఓకు వినతి



**నర్సాపూర్ అక్టోబర్ 27 (సిరి న్యూస్):** మండలం లో వివిధ గ్రామాలలో పరిశుభ్రంగా ఉంచే పారిశుధ్య కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని సోమవారం ఎంపీడీఓ మధులత కు సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కదారి నాగరాజు మాట్లాడుతూ గ్రామాలలో చాలిచాలని జీతాలు వచ్చిన, జీతం సమయానికి రాకున్నా విధులు నిర్వహిస్తున్న కార్మికులకు కనీస సౌకర్యాలు బెల్లం, నూనె, సబ్బులు, మాస్క్, గ్లౌజ్, గాంషుస్ వంటివి ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచుల పదవికాలం పూర్తి అయిన తర్వాత ఏ ఒక కార్మికుడికి యూనిఫామ్ ఇవ్వలేదని పాతవి చినిగిపోయిన వాటినే వేసుకొని పనులు చేస్తున్నారని గుర్తుచేశారు. వెంటనే యూనిఫామ్, మిగతా సమస్యలు పరిష్కారం చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో చంద్రయ్య, సత్యనారాయణ, బీక్షపతి, నర్సింలు, దుర్గయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం తేమ 17 శాతం ఉంటేనే తూకం

- ఇన్చార్జిలకు ఆదేశించిన ఏవో
- రైతులు సహకరించాలి
- మండల వ్యవసాయ అధికారిని స్వప్న జాదవ్



**కౌడిపల్లి అక్టోబర్ 27 (సిరి న్యూస్) :** వరి ధాన్యం తేమ 17 శాతం ఉంటేనే తూకం వేయాలని కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలకు మండల వ్యవసాయ అధికారిని స్వప్న జాదవ్ సూచించారు. సోమవారం మండల పరిధిలోని మహమ్మద్ నగర్ పి ఏ సి సెంటర్ ని మండల వ్యవసాయ అధికారి స్వప్న సందర్శించారు. ఈ సందర్భంగా స్వప్న మాట్లాడుతూ.... కొనుగోలు కేంద్రంలో మాయిచ్చర్ ని పరిశీలించారు. అదేవిధంగా రైతులందరూ తప్పకుండా 17% తేమ వచ్చిన తర్వాతనే తూకం వేయాలని సెంటర్ ఇన్చార్జిలకు తెలియజేశారు. నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రాలకు తరలించేందుకు రైతులు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు స్రవంతి , సాహితీ సెంటర్ ఇన్చార్జులు వెంకట్ రెడ్డిజ్ విష్ణు, రైతులు తదితరులు పాల్గొన్నారు.




## సమాజ సేవలో యువత

- యువతను అభినందించిన వాహనదారులు ప్రజలు అధికారులు

**టేక్మాల్ అక్టోబర్ 27: సిరి న్యూస్):** ఎవరో వస్తారని ఎదురు చూడకుండా సమాజ సేవకు మేము సైతం అంటూ కొందరు యువకులు గుంతలు పూడ్చే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. మండల కేంద్రమైన టేక్మాల్ చౌరస్తాలో బస్టాండ్ ప్రాగణ ఆవరణలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఏర్పడ్డ ప్రమాదకర గుంతలను ఎవరు. పట్టించుకోకపోవడంతో వాహనదారుల ఇబ్బందులను గమనించి తామెందుకు ఆ గుంతలను పూడ్చకూడదనుకున్నారో ఏమో. కానీ ఆ యువత జెసిబి లను ట్రాక్టర్లను సమకూర్చుకొని ప్రమాదకర గుంతల్లో మట్టిని పోసి పూజ చేశారు. వీరి సమాజ సేవకు వీరందరినీ వాహనదారులు ప్రజలు అటుగా వెళుతున్న టేక్మాల్ ఎస్సై రాజేష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జెసిబి శంకర్ నాయక్, ఇటుక బట్టి మతిన్, ట్రాక్టర్ డ్రైవర్లు లింగం, సిద్ధ రాములు, నాయకులు రమేష్ నాయక్, లాలూ నాయక్, నరసింహారెడ్డి, గోవింద చారి, చాకలి భూమయ్యలు పాల్గొన్నారు.

## బస్సు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరం

- బాధిత కుటుంబసభ్యులను పరామర్శించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి



**మెదక్ అక్టోబర్,27 సిరిన్యూస్)** కర్నూలు బస్సు ప్రమాదంలో తల్లి కూతురు ఇద్దరు సజీవ దహనం అయి చనిపోవడం అత్యంత బాధాకరమని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మెదక్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి విచారం వ్యక్తం చేశారు.సోమవారం మెదక్ మండలం శివాయిపల్లి గ్రామానికి చెందిన తల్లి మంగ సంధ్యారాణి,కూతురు చందన గార్ల మృతదేహాలకు పూలమాల వేసి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు మంగ ఆనంద్ గౌడ్, సిద్ధగౌడ్ లను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆ దేవుణ్ణి కోరుకున్నామన్నారు. దురదృష్టవశత్తు ఇద్దరు ప్రాణాలు కోల్పోవడం ఎంతో బాధ కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం..: గొర్రెల మందను ఢీకొట్టడంతో 22 గొర్రెల మృతి




**కొల్చారం అక్టోబర్ 27 ( సిరి న్యూస్)** కొల్చారం మండల పరిధిలోని హైదరాబాద్ మెదక్ రహదారి సమీపంలో కొల్చారం శివారులోని లోతు వాగు సమీపంలో సోమవారం ఆర్టిసి బస్సు బీభత్సం సృష్టించింది. డ్రైవర్ నిర్లక్ష్యంతో గొర్రెల మంద పైకి బస్సును పోనీయడంతో 22 గొర్రెలు అక్కడికక్కడ మృతి చెందాయి. ఎస్సై అహ్మద్ మోహియుద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం నారాయణపేట జిల్లా, జాజాపూర్ గ్రామానికి చెందిన జంబనోళ్ల నర్సింలు ఇంకా కొంతమంది గొర్రెల కాపరులతో కలిసి తమ గొర్రెలను పటాన్చెరు నుంచి కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి వైపు వస్తుండగా కొల్చారం శివారులోని లోతు వాగు మూలమలుపు దాటి రాగానే హైదరాబాద్ నుంచి మెదక్ వస్తున్న ఆర్టీసీ బస్సు వెనుక వైపు నుంచి వేగంగా వచ్చి గొర్ల మంద పైకి దూసుకు వెళ్ళింది. దీంతో 22 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. సుమారు రెండు లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని బాధితులు తెలిపారు. జంబనోళ్ల నరసింహులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# పేదలకు సత్వర న్యాయం అందించాలి

- వృత్తి యందు నిబద్ధత, బాధ్యత క్రమశిక్షణగా విధులు నిర్వహించాలి
- మండలాల అభివృద్ధిలో ఎంపీడీవోల పాత్ర కీలకం
- మెదక్ నూతన ఎంపీడీవోలుగా బాధ్యతలు చేపట్టిన వారితో జిల్లా కలెక్టర్ చిట్-చాట్



**మెదక్ ప్రతినిధి:సిరి న్యూస్):** పేద ప్రజలకు సత్వర న్యాయం అందించాలని, వృత్తి యందు నిబద్ధత క్రమశిక్షణ, బాధ్యత గా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవోలుగా సూచించారు. సోమవారం మెదక్ జిల్లా పరిషత్ కార్యాలయంలో మెదక్ జిల్లాకు నూతన ఎంపీడీవోలుగా ఎంపికైన 07 బాధ్యతలు స్వీకరించారు. కలెక్టర్ వారితో సమావేశమై ముఖ్యమైన సలహాలు సూచనలు అందించారు.

**ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ**

మండలాల అభివృద్ధిలో ఎంపీడీవోలు పాత్ర కీలకంగా ఉంటుందని, పారదర్శక పాలనే లక్ష్యంగా ముందుకు పోతూ ప్రభుత్వ ఆదేశాలు తూచా తప్పకుండా పాటిస్తూ విధులు నిర్వహించాలని, సూచించారు.కొత్తగా కేటాయించబడిన ఎంపిడిఓలుగా బాధ్యతలు చేపట్టిన వారిలో తూప్రాన్ (టి శాలిక తేలు),నార్సింగి (ప్రీతి రెడ్డి), హవేలీ ఘన్పూర్ (వలుస శ్రేయంత్) చిలప్ చెడ్ (బానోత్ ప్రవీణ్ ) అల్లదుర్గం (వేద ప్రకాశ్ రెడ్డి లు అపాయింట్మెంట్ ఆర్డర్స్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చేతుల మీదుగా తీసుకొని బాధ్యతలు స్వీకరించడం జరిగింది.

# రైతన్న మా ప్రాణాలు మీ చేతిలోనే

- రోడ్లపై వడ్లు పోసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి



**వెల్దుర్తి అక్టోబర్ 27,(సిరి న్యూస్):** వెల్దుర్తి మండలంలోని వెల్దుర్తి నర్సాపూర్, వెల్దుర్తి తూప్రాన్, అలాగే వెల్దుర్తి శంకరంపేట్, మెయిన్ రోడ్లపై రైతులు వరి కోతలు మొదలు కావడంతో పండించిన ధాన్యాన్ని తెచ్చి రోడ్లపైనే ఆరబెట్టడం మొదలుపెట్టారు. వీటివలన ప్రతి ప్రయాణికులు భయం భయంతోనే తన ప్రయాణం కొనసాగిస్తున్నారు. ఎందుకంటే చీకటి పడ్డాక వడ్లపైన ద్విచక్ర వాహనాలు అలాగే ఆటోలు, జారి పడటం వలన కొంతమంది చిన్నపాటి దెబ్బలతో సరిపోకుండా, ఒక్కొక్కసారి కొంతమంది ప్రాణాలు కూడా పోవడం జరుగుతుందని ప్రయాణికులు ఆవేదన చెందుతున్నారు. రాత్రి వేళలో వస్తున్న ప్రయాణికులకు కుప్పలు సరిగ్గా కనపడకపోవడంతో కుప్పల పైన కు బండిని ఎక్కించి అక్కడికక్కడే ప్రాణాలు పోయిన వాళ్ళు ఎంతో మంది ఉన్నారని అటువైపు వెళుతున్న ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చెందుతున్నారు. అందుకే మండలంలోని ప్రజలు రైతన్నలను ఈ విధంగా వేడుకుంటున్నారు. ఓ రైతన్న మా ప్రాణాలు మీ చేతిలోనే ఎందుకంటే మీరు పోసే వరి ధాన్యం కుప్ప ల వద్ద జాగ్రత్తగా ఉండకపోతే మా ప్రాణాలను తీస్తున్నాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా మండల వ్యవసాయ అధికారులు పోలీస్ సిబ్బంది రైతులకు సరైన విధానంలో కౌన్సిలింగ్ ఇచ్చి పలు జాగ్రత్తగా రైతులు సూచికలను ఏర్పాటు చేయాలని అలాగే సాధ్యమైనంత వరకు పొలాల వద్ద కల్లాలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పాలని ప్రయాణికులు అధికారులను వేడుకుంటున్నారు.

# నూతన ఎంపీడీఓగా ప్రీతి రెడ్డి పదవీ బాధ్యతల స్వీకరణ

**నార్సింగి, అక్టోబర్ 27 (సిరి న్యూస్):** నూతన మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) గా వంగ ప్రీతి రెడ్డి పదవీ బాధ్యతలను స్వీకరించారు. ట్రైనింగ్ అనంతరం తొలి పోస్టింగ్ లో భాగంగా ప్రభుత్వం వంగ ప్రీతి రెడ్డి కి నార్సింగి మండలాన్ని కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేయగా సోమవారం ఆమె పదవీ బాధ్యతలను స్వీకరించారు. పదవీ బాధ్యతలు స్వీకరించిన నూతన ఎంపీడీఓ కు కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీఓ మాట్లాడుతూ వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ మండల అభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేస్తానని, అందుకు సంభందిత అధికారులు, మండల ప్రజలు సహకరించాలని అన్నారు. ఇదివరకు ఇక్కడ పని చేసిన ఎంపీడీఓ ఆనంద్ కౌడిపల్లి మండలానికి బదిలీ పై వెళ్ళారు. మండలంలో విధుల నిర్వహణ తనకు సంతృప్తిని ఇచ్చిందని, తన హయాం లో మండలానికి పలు అంశాలలో రాష్ట్రం లో తొలి, ద్వితీయ స్థానాలు రావడం హర్షణీయమని బదిలీ పై వెళుతున్న ఎంపీడీఓ ఆనంద్ అన్నారు. విధి నిర్వహణ లో మండల ప్రజలు, అధికారుల సహాయ సహకారాలు మరువలేనివి అని, వృతి ధర్మంలో బదిలీ ఒక భాగమని అన్నారు. నూతన ఎంపీడీఓ గా బాధ్యతలు చేపట్టిన వంగ ప్రీతి రెడ్డి కు ఆనంద్ శుభాకాంక్షలు తెలిపారు.



## సీ ఎస్ ఆర్ నిధుల ద్వారా
# శుద్ధ జల విత్తరణ కేంద్రం ఏర్పాటు




**శివంపేట అక్టోబర్ 27 (సిరి న్యూస్ ):** శివంపేట మండల కేంద్రంలోని లచ్చిరెడ్డి గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన శుద్ధ జల వితరణ కేంద్రం ను ఫ్లెమింగ్ లాబొరేటరీస్ సంస్థ చీఫ్ ఆపరేటింగ్ అధికారి జి,రామ్‌కుమార్ ముఖ్య అతిథి గా పాల్గొని శుద్ధ జల విస్తరణ కేంద్రంప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ధరణి శ్రీనివాస్ ఏజీఎం, జె,మనోహర్ హెడ్ హెచ్ ఆర్ జి,రాజేంద్ర సైట్ హెచ్ఆర్మరియు గ్రామ నాయకులు ఏ. శ్రీనివాస్ రెడ్డి ఈ,అశోక్ రెడ్డి తాజామాజీ సర్పంచ్ ,ఆర్. రామి రెడ్డి తాజామాజీ ఉప సర్పంచ్ రంగ సురేష్‌గౌడ్, సీహెచ్ నరసింహ రెడ్డి , మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలపై అవగాహన

- ఆర్డీఓ జయచంద్ర రెడ్డి



**చేగుంట అక్టోబర్ 27,సిరి న్యూస్):** వరి కొనుగోలు కేంద్రాలపై తూప్రాన్ ఆర్డిఓ జయచంద్ర రెడ్డి చేగుంట ఎంపీడీఓ కార్యాలయంలో "వరిధాన్యం కోనుగోలు సెంటర్ల" నిర్వహణలో పాటించవలసిన జాగ్రత్తలు, అవసరమైన సలహాలు, సూచనలు, ట్యాబ్ ఎంట్రీ లో అవసరమైన సూచనలు మొదలగు వాటిపైన అవగాహనా కల్పించారు, ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో,శివ ప్రసాద్, ఎంపీడీవో చిన్న రెడ్డి, మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్, ఏపిఎమ్,ఏపీఎం దుర్గ ప్రసాద్,ఏఈఓలు, వివిధ గ్రామాల సిఈఓలు, సిసిలు, పంచాయతీ సెక్రెటరీస్, జి పీ ఓ, విఓఎస్, పీపీసీ ఇంచార్జులు, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జెస్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ల్యాండ్రీ షాప్ ప్రారంభోత్సవం
# ప్రోత్సాహంగా 5 వేలుఆర్థిక సహాయం

- తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త



**శివంపేట అక్టోబర్ 27 (సిరి న్యూస్ ):** శివంపేట్ మండల కేంద్రంలోని ఉసిరికపల్లి గ్రామం లో చాకలి యాదగిరి నూతనంగా నిర్మించిన ఐరన్( ల్యాండ్రి) షాప్ ను ప్రారంభించిన ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త, ప్రోత్సహముగా వారి సొంత నిధుల నుండి 5000 వేల రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కృష్ణా రావ్, బి సి సెల్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ జనార్దన్ రెడ్డి, నర్సింహ రెడ్డి,ధర్మేందర్ రెడ్డి, శ్యామ్ సుందర్ రావ్, యూత్ ప్రెసిడెంట్ జయంత్ కుమార్,నర్సింహా రెడ్డి,చాకలి గోపాల్,కృష్ణా,శ్రీహరి,రాజు,నవీన్, నిరుడి కృష్ణా,మన్నే సత్తి,సాదుల అశోక్,ప్రసాద్ గౌడ్,నల్లబాలరాజు,పోతారాజ్ నరేందర్, సురేందర్,భాను వడ్ల,ప్రశాంత్ పాల్గొన్నారు.





# ధాన్యం కొనుగోలు పూర్తయ్యేవరకు పర్యవేక్షణ చేయాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ ప్రతినిధి:సిరి న్యూస్):** ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు పక్కాగా కార్యచరణ రూపొందించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.సోమవారం మెదక్ మండలం రాయనపల్లి గ్రామంలో ఐ.కె.పి ధాన్యం కొన్నిగోలు సెంటర్ ను పరిశీలించారు.సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ అన్నదాతలు ఎంతో శ్రమించి పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించి,ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కేంద్రాలకు వచ్చే చివరి గింజను కొనుగోలు చేసేందుకు జిల్లా లో498 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు .అధికారులు కేంద్రాలను పర్యవేక్షణ చేస్తారని,రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దాన్యం కొనుగోలు పక్కాగా జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. గన్ని బ్యాగులు,తేమ కొలిచే యంత్రాలు, తూకం యంత్రాలు, రైతులకు కనీసం మౌలిక వసతులు ,లోడింగ్ అన్ లోడింగ్ లో జాప్యం రాకుండా తగు రవాణా సదుపాయాలు మొదలగునవన్నీ ప్రతీ కొనుగోలు కేంద్రంలో అందుబాటులో ఉండే విధంగా అధికారులను ఆదేశించామన్నారు .ఏ రోజు కా రోజు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని ,వాటి వివరాలను రిజిస్టర్ లో, ట్యాబ్ లో నమోదు చేసి వీలైనంత త్వరగా రైతుల ఖాతాలో నగదు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట అధికారులు సిబ్బంది ఉన్నారు.

# అథ్లెటిక్ అకాడమీని తిరిగి రప్పించాలి

- మెదక్ స్టేడియం సందర్శించిన స్పోర్ట్స్ అకాడమీ ఆఫ్ ఇండియా డిప్యూటీ డైరెక్టర్ హరీష్
- మెదక్ ఇండోర్ స్టేడియంలో వంద మంది విద్యార్థులు ఉండేలా హాస్టల్ ఏర్పాటుకు కృషి చేస్తా
- మెదక్ ఎంపీ రఘు నందన్ రావు

**మెదక్ అక్టోబర్ 27(సిరిన్యూస్) :** మెదక్ స్టేడియం నుండి తాత్కాలికంగా తరలించిన అథ్లెటిక్ అకాడమీని గచ్చిబౌలి స్టేడియం నుండి తిరిగి మెదక్ స్టేడియంకు తెప్పించాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు.సోమవారం మెదక్ స్టేడియంను సందర్శించిన స్పోర్ట్స్ అకాడమీ అఫ్ ఇండియా డిప్యూటీ డైరెక్టర్ హరీష్ గారితో చరవాణి లో మాట్లాడి తెలిపారు. మెదక్ స్టేడియంలో ఖేలో ఇండియాలో భాగంగా సింతటిక్ ట్రాక్ ఏర్పాటుకు పనులు నడుస్తుండగా వాటికీ ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశ్యంతో మెదక్ లో ఉన్న అథ్లెటిక్ అకాడమీని గచ్చిబౌలి స్టేడియంకు తాత్కాలికంగా తరలించారన్నారు. సింతటిక్ ట్రాక్ పనులు పూర్తి అయి కూడా 4 సంవత్సరాలు గడుస్తుందన్నారు. తాత్కాలికంగా తరలించిన అథ్లెటిక్ అకాడమీని ఈ సంవత్సరం చివరిలోగా తిరిగి ఇక్కడికే రప్పించాలని సూచిం చారు.



మెదక్ స్టేడియంలో మరో అకాడమీ సూటేబుల్ తో పాటు 100 మంది విద్యార్థులు ఉండే విధంగా హాస్టల్ ఏర్పాటు చేయాలని కోరారు.వాటికీ కావాల్సిన సహాయంసహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. డిప్యూటీ డైరెక్టర్ హరీష్ స్టేడియాన్ని సందర్శించి బిల్డింగ్ స్ట్రెంత్ మరియు హాస్టల్ బిల్డింగ్ కోసం స్థలాన్ని పరిశీలించారు. తరలివెళ్లిన అథ్లెటిక్ అకాడమీ తోపాటు మరికొన్ని అకాడమీలు ఏర్పాటు చేసే దిశగా పై అధికారులకు సూచిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా యువజన మరియు క్రీడాల శాఖ అధికారి రమేష్,మెదక్ సాయ్ ఇంచార్జి రాజేశ్వర్, అట్లేటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు మధుసూదన్, స్పోర్ట్స్ ఫౌండేషన్, గౌరవ అధ్యక్షులు, బిజెపి జిల్లా సీనియర్ నాయకులు ఎంఎల్ఎన్ రెడ్డి, పిఈటీ లు పాల్గొన్నారు.

# కార్తీక సోమవారం వేళ శివలింగానికి అభిషేకం

**చిలిపిచేడ్ అక్టోబర్ 27 సిరి న్యూస్):** భక్తులు పరమ పవిత్రంగా భావించే కార్తీక మాసం తొలి సోమవారం సందర్భంగా చిలిపిచేడ్ మండలంలోని ఫైజాబాద్ గ్రామంలో గల హనుమాన్ ఆలయంలో ఉన్న శివ లింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు కార్తీకమాసాన్ని పురస్కరించుకొని చాలామంది భక్తులు శివలింగానికి తెల్లవారుజామునే ఉదయం నాలుగు గంటల నుండి లింగానికి అభిషేకం ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్తిక మాసం తమకెంతో ప్రత్యేకమైనదిగా తెలిపారు కార్తీకమాసం మొదలుకొని చివరి వరకు నిత్యం గ్రామంలోని ఉన్న శివలింగానికి అభిషేకం చేయటం ఆలయంలో ప్రత్యేక పూజలు చేయడం వలన మనకెంతో ముక్తి లభిస్తుందన్నారు గ్రామంలో ప్రజలు పాడి పంటలు సుభిక్షంగా ఉండాలని ప్రతి ఏటా ఆ పరమశివుడి ఆరాధిస్తామని వారు తెలిపారు.



# ఆదర్శ ప్రధానోపాధ్యాయుడు

- తాను పనిచేస్తున్న ప్రభుత్వ పాఠశాలకు నీటి శుద్ధి యంత్రాన్ని అందజేత
- శ్రీనివాస్ రెడ్డి అందరికీ ఆదర్శప్రాయుడు.జిల్లా విద్యాధికారి రాధ కిషన్..



**మెదక్ అక్టోబర్ 27(సిరిన్యూస్):** విద్యార్థులకు పాఠాలు బోధించడంలోనే కాదు సేవ మార్గంలో కూడా చందంపేట ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి ముందుంటారని జిల్లా విద్యాధికారి రాధా కిషన్ తెలిపారు.తాను పనిచేసే ప్రభుత్వ పాఠశాలకు ఏదైనా మంచి చేయాలనే సంకల్పంతో అన్నదమ్ములు మల్లగారి శ్రీనివాస్ రెడ్డి,వ్యాపారవేత్త మల్లగారి రవీందర్ రెడ్డిలు చిన్న శంకరంపేట మండలం చందంపేట ప్రభుత్వ పాఠశాలకు నీటి శుద్ధి యంత్రాన్ని (వాటర్ ప్యూరి ఫైర్) ప్లాంటును అందించారు.సోమవారం జిల్లా విద్యాధికారి రాధాకిషన్ వాటర్ ప్లాంటును ప్రారంభించి విద్యార్థులకు అంకితం చేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రాధాకిషన్ మాట్లాడుతూ తాను ప్రధానోపాధ్యాయునిగా పనిచేసే చందంపేట ప్రభుత్వ పాఠశాలకు నీటి శుద్ధి యంత్రాన్ని ఉచితంగా అందించడం అభినందనీయమని ప్రశంసించారు.పాఠశాల విద్యార్థుల అవసరాలు తీర్చడం కోసం ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి చేస్తున్న కృషి ఆదర్శనీయమన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లగారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ సమాజం నుండి మనం అభివృద్ధి చెందామని సమాజానికి ఎంతో కొంత సేవా చేయాలని ఉద్దేశంతో మా కుటుంబ సభ్యులు రవీందర్ రెడ్డి తో కలిసి నీటి శుద్ధి యంత్రాన్ని పాఠశాలకు అందించామన్నారు.ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు సాయి రెడ్డి, ఉపాధ్యాయులు, ఎన్, శ్రీధర్, జి శివప్రసాద్, ఎస్ సంతోష్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించుకోవాలి

- పీఏసీఎస్ చైర్మన్ సాయిలు



**చేగుంట అక్టోబర్ 27. సిరి న్యూస్):** ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు దాన్యం విక్రయించుకోవాలని ఇబ్రహీంపూర్, పిఏసిఎస్ సొసైటీ చైర్మన్ సాయిలు,పేర్కొన్నారు. సోమవారం చందాయిపెట్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర చెల్లించేందుకే గ్రామాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు ఆయన చెప్పారు. అందుకు రైతులందరూ ధరలకు విక్రయించకుండా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించుకోవాలని ఆయన కోరారు. కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సి ఈ ఓ, సంతోష్ కుమార్, రైతులు, బుడ్డ ప్రదీప్,బండ శ్రీనివాస్, తోటగోళ్ళ మధు, తాలూకా సాయిబాబా, అవుబోతు రమేష్, అచంపేట్ సాయి, అవుబోతు మహేష్, నిరుడి ప్రవీణ్, ఎర్రగోళ్ళ సత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లోని స్కాలర్‌షిప్స్, ఫీజులు విడుదల చేయాలి

- ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉదయ్ కిరణ్
- మెదక్ లో విద్యార్థుల ఆందోళన



**మెదక్ (ప్రతినిధి:సిరి న్యూస్) :**బడుగు , బలహీన వర్గాల విద్యార్థులకు ఇచ్చే స్కాలర్ షిప్, రీయింబర్స్ మెంట్ లు దానం కాదని అది విద్యార్థుల హక్కు అని ఏబీవీపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉదయ్ కిరణ్ పేర్కొన్నారు. సోమవారం ఏబీవీపీ మెదక్ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ముందు రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఉదయ్ మాట్లాడుతూ గత కొన్నేళ్లు గా ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్ పథకం కింద ప్రభుత్వం విడుదల చేసే బకాయిలు సమయానికి విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు అనిశ్చితిలో పడిపోయిందన్నారు. ప్రస్తుతం తెలంగాణాలో పెండింగ్‌లో ఉన్న రూ 8.700కోట్లకు పైగా బకాయిలు చేరుకుందన్నారు. ప్రతీ సంవత్సరం వేలాది మంది విద్యార్థులు ఇంజినీరింగ్, మెడిసిన్, డిగ్రీ, పీజీ, పాలిటెక్నిక్ వంటి కోర్సుల్లో చేరుతున్నారన్నారు. వారి ఆశలు మాత్రం ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌పైనే ఆధారపడి ఉంటాయన్నారు. కానీ ఈ బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడిపోయాయిందన్నారు. కొన్ని కళాశాలలు చదువు పూర్తయినా స్కాలర్‌షిప్ పడలేదని సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఆపేస్తున్నాయన్నారు. దీంతో కొందరు విద్యార్థులు అప్పు తీసుకొని చదువు కొనసాగిస్తున్నారన్నారు. దీంతో చాలా మంది విద్యార్థులు మధ్యలోనే చదువును మానేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. 2019 నుండి ఇప్పటివరకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపులు సక్రమంగా జరగలేదన్నారు. ఒకవైపు 'విద్యావంతమైన తెలంగాణ' అని చెబుతూనే, మరోవైపు విద్యార్థుల భవిష్యత్తు చీకటిలో మిగిలిపోవడం విరుద్ధంగా ఉందన్నారు. ఇందుకు తక్షణ పరిష్కారాలు అవసరమన్నారు. అందుకే ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని రూ 8.700 కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు రాకుండా ఎడ్యుకేషన్ గ్యారెంటీ ఫండ్ ఏర్పాటు చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలన్నారు.ఈ కార్యక్రమం లో ఏబీవిపి నాయకులు వంశీ తేజ భాస్కర్ లక్ష్మి భవాని తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ లో మహిళా ఉద్యోగులకు గౌరవం లేదు

- సునీతా లక్ష్మారెడ్డి



**మెదక్ (ప్రతినిధి:సిరి న్యూస్) :**కొంత మంది తెలంగాణ మంత్రులు మహిళ అధికారులను సాయంత్రం వేళలో వారి ఇంటికి పిలిపించుకుంటున్నారు అని ఆంధ్రజ్యోతి దినపత్రిక,ABN ఛానల్ అని వచ్చిన వార్త కథనాలను ఆధారం చేసుకుని ,ఆ అంశాన్ని సుమోటోగా స్వీకరించి విచారణ చేసి నిజ నిజాలను తెలుసుకోవాలని సోమవారం బి ఆర్ ఎస్ మహిళల నాయకులు తెలంగాణ ఉమెన్ కమిషన్ చైర్మన్ కార్యాలయము న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ నుండి ఆటోలో వెళ్తూ ఆటో డ్రైవర్ల సమస్యలు కూడా అడిగి తెలుసుకున్నారు మహిళా పట్ల జరుగుతున్న అమానుష ఘటనల పైన కఠిన చర్యలు తీసుకోవాలని ఉమెన్ కమిషన్ చైర్మన్ అందుబాటులో లేనందున తెలంగాణ ఉమెన్ కమిషన్ సెక్రెటరీ పద్మజ రమణకు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు కవిత మల్సోత్ , మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి తో కలిసి వినతి పత్రంను అందజేశారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ లీగల్ సెల్ లలిత రెడ్డి , టీఎస్ పీఎస్ సీ మాజీ సభ్యురాలు సుమిత్రా ఆనంద్ , సీతాఫల్ మండి కార్పొరేటర్ హేమ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో మాలిక్యులర్ మోడలింగ్ పై కార్యశాల

- ప్రధాన శిక్షకుడిగా అడ్వెంట్ ఇన్ఫర్మేటిక్స్ సీనియర్ అప్లికేషన్ సైంటిస్ట్ డాక్టర్ షంషైర్ సింగ్ సర్దార్



**పటాన్ చెరు అక్టోబర్ 27, (సిరి న్యూస్):** గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం, స్కూల్ ఆఫ్ ఫార్మసీ, హైదరాబాదు లోని పరిశోధనా స్కాలర్లు, బి.ఫార్మసీ చివరి ఏడాది విద్యార్థుల కోసం మాలిక్యులర్ మోడలింగ్, వర్చువల్ స్క్రీనింగ్ అనే అంశంపై రెండు రోజుల ఆచరణాత్మక వర్క్ షాపును ప్రారంభించింది. పూణేలోని అడ్వెంట్ ఇన్ఫర్మేటిక్స్ సీనియర్ అప్లికేషన్ సైంటిస్ట్ డాక్టర్ షంషైర్ సింగ్ సర్దార్ ఈ కార్యశాల కు రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించారు. మాలిక్యులర్ మోడలింగ్, ఔషధ పరిశోధన కోసం సమగ్ర వేదిక అయిన మోల్ సాఫ్ట్ ఐసీఎం గురించి ఆయన లోతైన పరిచయాన్ని అందించారు. మోల్ సాఫ్ట్ పరిణామ క్రమం, దాని ప్రపంచ, జాతీయ వినియోగదారుల వివరాలు, ఐసీఎం ప్రో ఫంక్షనాలిటీలు, పాకెట్ డిసిప్లే (చిన్న ప్రదర్శన), ఐసీఎంవీఎల్ఎస్, 3డి లిగాండ్ ఎడిటర్ పరిచయం, అధునాత ఏఐఎంఎల్ ఆధారిత సాధనాలు వంటి కీలక అంశాలను ఆయన వివరించారు. స్కోరింగ్ ఫంక్షన్లు, ఆర్టీసీఎన్ఎన్ స్కోర్, ప్రేరితఫిట్ డాకింగ్, ఇతర అత్యాధునిక విధానాలతో సహా ఐసీఎం టెక్నాలజీ గురించి కూడా ఆయన విడమరచి చెప్పారు. త్వరలో నిర్వహించనున్న మోల్ సాఫ్ట్ ఇండియా యూజీఎం 2025లో పాల్గొనమని విద్యార్థులను డాక్టర్ సర్దార్ ఆహ్వానించారు. ఇందులో పోస్టర్ ప్రజెంటేషన్ పోటీ ఉంటుందని, విజేతలకు ఆకర్షణీయమైన నగదు బహుమతులతో పాటు పాల్గొన్న వారందరికీ ప్రశంసా పత్రాలను అందజేస్తామని డాక్టర్ సర్దార్ తెలియజేశారు. ఐసీఎం సాధనాల సాయంతో వారి పరిశోధనలను ప్రదర్శించ మని ఆయన పాల్గొనే వారికి ప్రోత్సహించారు. కంప్యూటేషనల్ డ్రగ్ డిస్కవరీలో విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించడం, పరిశ్రమప్రముఖ మాలిక్యులర్ మోడలింగ్ టెక్నాలజీలకు విలువైన సమాచారాన్ని అందించడం లక్ష్యంగా ఈ కార్యశాలను నిర్వహిస్తున్నారు.

# కొనుగోలు కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి

- సోమక్క పేట ఇన్ ఛార్జి చైర్మన్ రామచంద్ర రెడ్డి



**చిలిపిచెడు అక్టోబర్ 27. సిరిన్యూస్):** చిలిపిచేడ్ మండలంలోని చిట్కుల్ గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంఘం సీఈవో పోచయ్యతో కలిసి చైర్మన్ ప్రారంభించారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సోమక్కపేట పిఎసిఎస్ చైర్మన్ రామచంద్ర రెడ్డి పేర్కొన్నారు మండలంలోని చిట్కూరు గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంఘం సీఈవో పొసైతో కలిసి చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని అన్నారు. ధాన్యంలో తేమశాతం 17 కి మించకుండా ఉండాలని బాగా ఎండబెట్టి తాలు మట్టి లేకుండా ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు తూకం వేసిన వెంటనే రైతులకు తమ బ్యాంకు అకౌంటు పట్టా పాస్బుక్ ఆధార్ కార్డు జిరాక్స్ సెంటర్ ఇన్చార్జికు అందజేయాలన్నారు. ఆన్లైన్లో అప్లోడ్ కాగానే 24 గంటల్లో రైతు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తారని తెలిపారు.ఏ గ్రేడ్ మద్దతు ధర రూపాయలు 2389 సాధారణ రకం 2369 సన్న రకం వరి ధాన్యంకు అదనంగా బోనస్ 500 ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, కవిత, శ్రీశైలం,చిట్కుల్ మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి,పిఎసిఎస్ సిబ్బంది గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శివశక్తి మండల కమిటీ ఎన్నిక

- శివశక్తి అభినందనీయం
- దత్తగిరి పీఠాధిపతి మహా మండలేశ్వర్ డా. సిద్దేశ్వరానందగిరి



**ఝరాసంగం అక్టోబర్ 27 (సిరి న్యూస్):** హిందూ ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ సనాతన ధర్మ పరిరక్షణలో ముందుకు సాగుతున్న శివశక్తి సంస్థ నిర్వాహకులు అభినందనీయులని బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ ఉత్తరపీఠాధిపతి మహామండలేశ్వర్ డాక్టర్, సిద్దేశ్వరానందగిరి ప్రశంసించారు. ఆశ్రమవరణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఝరాసంగం మండల శివశక్తి కమిటీను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా గుర్నాథ్ పాటిల్, ఉపాధ్యక్షుడిగా కోట వెంకటేశం, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్. కృష్ణలను ఎన్నుకున్నారు. అలాగే సలహాదారులు, కార్యదర్శులు శేఖర్ పటేల్, హరి, ప్రదీప్, శ్రీకాంత్, సుధాకర్, వీరేశ్లను నియమించారు. ఈ సందర్భంగా జిల్లా సమన్వయకర్త ఎంపీ శ్యామ్ రావు అధ్యక్షతన, జిల్లా కార్యదర్శి వై. సంగమేశ్వర్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఎన్నికైన సభ్యులను, అధ్యక్షులను దత్తగిరి పీఠాధిపతి సిద్దేశ్వరానందగిరి సన్మానించారు. ధర్మ పరిరక్షణ కోసం అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని, తాను ఎల్లప్పుడూ సహకారంగా ఉంటానని ఆశీర్వదించారు.

# లచ్చవ్వ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**శివంపేట అక్టోబర్ 27 (సిరి న్యూస్ )** శివంపేట్ మండల కేంద్రంలోని కొంతన్ పల్లి గ్రామానికి చెందిన వీరబోయిన లచ్చవ్వ గత కొన్ని రోజులతో అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. ఈ విషయం గ్రామస్తులు ద్వారా తెలుసుకున్న శివంపేట్ మండల్ పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి బాధిత కుటుంబానికి తన సొంత డబ్బులు అక్షరాల 5000 రూపాలు ఆరిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గుణాల రాములు, చాకలి శ్రీనివాస్ వీరబోయిన బిక్షపతి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






# వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి

- రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి
- రైతులకు ఇబ్బందులు రాకుండా మౌలిక వసతులు కల్పించాలి
- కలెక్టర్ ఆదేశాలు
- వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లాలో కొనుగోలు కేంద్రాలపై కలెక్టర్ సమీక్ష

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 27 (సిరి న్యూస్):** రాష్ట్రంలో వరి ధాన్యం, పత్తి కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సూచించారు. సోమవారం హైదరాబాద్ నుండి ఆయన రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌరసరఫరాల కమిషనర్ రవీంద్ర, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్‌లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాలు, వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి, రవాణా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. తుఫాను కారణంగా ఏర్పడిన అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోలు ప్రక్రియకు ఎలాంటి అవాంతరాలు లేకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్ కవర్లు, ప్యాడి క్లీనర్లు, తేమ యంత్రాలు వంటి అవసరమైన సదుపాయాలు సమృద్ధిగా ఉండేలా చూడాలని సూచించారు. రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తుఫాను తీవ్రత తగ్గేవరకు హార్వెస్టింగ్ నిలిపివేయాలని, రైతులు నష్టపోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర మాట్లాడుతూ, రాష్ట్రంలో అవసరం ఉన్న అన్ని ప్రాంతాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిం చాలని, వర్షాల దృష్ట్యా ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి క్వింటాలుకు 2 వేల 369 రూపాయలు మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని, సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయలు అదనంగా అందించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, ధాన్యం తడవకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో రెండు రోజులలో 100 శాతం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలనీ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కనీస మౌలిక వసతులు, ప్యాడి క్లీనర్లు, టార్పాలిన్‌లు ఏర్పాట్లు చేయాలని , సి.సి.ఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాలు పూర్తిస్థాయి లో సిద్దం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి డీఆర్‌డీఏ పీడీ జ్యోతి, డీఏఓ శివ ప్రసాద్, డీసీవో కిరణ్ కుమార్, డీఎం సివిల్ సప్లై అంబదాస్ రాజేశ్వర్ తదితర శాఖాధికారులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగు విస్తరణ లక్ష్యం సాధించాలి

- వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష
- జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య




**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 27 (సిరి న్యూస్):** జిల్లాలో ఆయిల్ పామ్ సాగుకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేసిన అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సంగారెడ్డి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సంవత్సరానికి గాను 3,750 ఎకరాల ఆయిల్ పామ్ సాగు లక్ష్యాన్ని సాధించేందుకు వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యాన శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రైతులకు అర్హత ప్రకారం ప్రోత్సాహకాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణ సూక్ష్మ నీటి సేద్యం, సమీకృత ఉద్యాన అభివృద్ధి మిషన్, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన, జాతీయ వెదురు మిషన్, వర్షాధార ప్రాంతాల అభివృద్ధి పథకం వంటి పథకాల అమలు ప్రగతిని సమీక్షించారు. ప్రతి పథకం రైతుల స్థాయిలో ఫలితాలను ఇవ్వాలంటే సమయ పాలనతో పాటు సాంకేతిక మార్గదర్శకాల ప్రకారం వ్యవసాయ విస్తరణ ఉండాలి అన్నారు. ఆయిల్ పామ్ సాగు జిల్లాలో ఆదాయాన్ని పెంచే పంటగా మారేలా అన్ని విభాగాల అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలి అని సూచించారు. ఆయిల్ పామ్ సాగు విస్తరణలో భాగంగా గోద్రెజ్ ఆగ్రోవేట్ ఆధ్వర్యంలో మండల వారీగా రైతుల అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి సి.హెచ్. పండరి, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, ఏడీఎస్ అధికారులు, ఉద్యాన విభాగ సిబ్బంది, గోద్రెజ్ ఆగ్రోవేట్ జనరల్ మేనేజర్ స్వీటీ వేగుంట, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

### అత్యవసర పరిస్థితుల్లో ప్రాణరక్షణకు

# ఉపయోగపడే నైపుణ్యం సీపీఆర్

- సీపీఆర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి
- అదనపు కలెక్టర్ చంద్రశేఖర్




**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 27 (సిరి న్యూస్):** గుండె పోటు లేదా శ్వాస తీసుకోవడంలో సమస్య వచ్చిన వ్యక్తికి వెంటనే సిపిఆర్ చేయగలిగితే ప్రాణాలను కాపాడే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ప్రతి ఉద్యోగి, ప్రతి పౌరుడు ఈ జీవరక్షణ నైపుణ్యాన్ని నేర్చుకోవాలి అని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం సిపిఆర్ పై జిల్లా స్థాయి అధికారులకు, సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భముగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అకస్మాత్తుగా వచ్చే గుండెపోటు తో సంభవించే మరణాలను సిపిఆర్ తో నిలుపుదల చేయవచ్చు అని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. సిపిఆర్ ప్రాముఖ్యతను, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించే నైపుణ్యం ప్రతి ఉద్యోగికి అవసరమని అభిప్రాయపడ్డారు. సిపిఆర్ పద్ధతులను ప్రదర్శిస్తూ, గుండె మసాజ్, కృత్రిమ శ్వాస పద్ధతులపై వైద్యాధికారులు డా.శశికిరణ్, డా.దీప్తి, డా.జైపాల్ రెడ్డి ప్రాక్టికల్ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మాజరాణి జిల్లా వైద్య మరియు ఆరోగ్యాధికారి డా.నాగనిర్మల, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### సీపీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

# టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 27 (సిరి న్యూస్):** సదాశివపేట మార్కెట్ కమిటీ పరిధిలో గల మంజీత్ కాటన్ మిల్ లో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని టీజీ ఐఐసి చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పత్తి రైతులెవరు తక్కువ ధరకు పత్తిని విక్రయించొద్దని గవర్నమెంట్ మద్దతు ధరకు అమ్ముకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడిల రామ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ ఎల్లకొండ ప్రభు, మార్కెట్ కమిటీ చైర్మన్ సడాకుల కుమార్, సదాశివపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్దన్న, సదాశివపేట తహసిల్దార్, మార్కెట్ కమిటీ వారు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సిసిఐ వారు, పత్తి రైతులు పాల్గొన్నారు.

